# నిరాయుధీకరణ మరియు నిర్వ్యాప్తి చర్చల కొరకు చైనీస్ డెలిగేషన్ భారత్ పర్యటన

సెప్టెంబర్ 13, 2016

చైనీస్ విదేశాంగ శాఖ డైరెక్టర్ జనరల్ వాంగ్ కున్ నేతృత్వం లో ఒక చైనీస్ డెలిగేషన్ భారత విదేశాంగ శాఖలో సంయుక్త కార్యదర్శి (నిరాయుధీకరణ & అంతర్జాతీయ భద్రత) అమన్ దీప్ సింగ్ గిల్ నేతృత్వం వహించిన భారత డెలిగేషన్ తో చర్చలకై 13 సెప్టెంబర్ 2016 న భారత్ విచ్చేసింది. చర్చలు నిరాయుధీకరణ మరియు నిర్వ్యాప్తి అంశాలలో పరస్పర ఆసక్తి కలిగిన విషయాలపై దృష్టి పెట్టాయి.

13 ఆగస్టు న EAM మరియు చైనీస్ విదేశాంగ మంత్రి వాంగ్ యి ల మధ్య జరిగిన సమావేశములో అంగీకరించబడినట్లుగా, ఇరు పక్షాలు భారత్ కు ప్రధాన విషయమైన న్యూక్లియర్ సప్లయర్స్ గ్రూప్ (NSG) లో సభ్యత్వం పై తమ చర్చలను కేంద్రీకరించాయి.

చర్చలు దాపరికం లేకుండా సారవంతంగా సాగాయి. ఇరు పక్షాలు తదుపరి విడత చర్చల కొరకు ఇరువురికి అనువైన తేదిలలో సమవేశమవాలని అంగీకరించాయి.

న్యూ ఢిల్లీ
సెప్టెంబర్ 13, 2016